Sakshi 02/01/16.



# ఆకాశవీధుల్లో....

మహానగర కీర్తిని నలుదిశలా వ్యాప్తి చేసే మెట్రో రైల్ ప్రాజెక్ట్ విశిష్టత, ప్రాధాన్యతను వివరిస్తూ హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా చక్కటి కవిత రాశారు. గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు అత్యాధునిక సాంకేతిక సొబగులు అద్దుకుని త్వరలో పట్టాలెక్కనున్న మెట్రో ప్రాముఖ్యతకు ఆయన అక్షరరూపం ఇచ్చారు.

- సాక్షి, సిటీబ్యూరో

ఆకాశ వీధుల్లో అనునిత్యం భ్రమిస్తూ
ఆశల సౌధాల్ని నిర్మిస్తున్నాం..
గమ్యం చేరడానికి గంటలు పడుతోన్న
రద్దీ చౌరస్తాల్లో కంబాలు నిలబెట్టి
వయ్యారపు వయాడక్టులు కడుతున్నాం..
మెరుపు తీగల్లా పరుగెత్తే
మెట్రో రైల్ రహదార్లవి..
సామాన్యుల సౌఖ్యానికి
సాంకేతిక నివాళ్లవి..
గంటల పయనాన్ని నిముషాలకు మార్చే
మహత్తరయాగం ఈ యత్నం !
మహానగర కీర్తిపతాకను
మహోన్నతంగా నిలిపేదే మెట్రో !!



- ఎన్వీఎస్ రెడ్డి